TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 35 | మంగళవారం,18 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 35 | 18-08-2026 (TUESDAY) | PAGES: 4 | RS : 5/-

### పంద్రాగస్టు వేళ భారీ ఐఎస్ఐ


## నెట్‌వర్క్‌ను తుడిచిపెట్టాం



**న్యూ ఢిల్లీ :**ఉగ్రవాదంపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. టెర్రరిజం పట్ల భారత్ 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తూ 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్లలో దేశ భద్రతా సంస్థలు స్వాతంత్ర్య దినోత్సవానికి ముందే ఐఎస్ఐ మద్దతు గల, పాక్ కేంద్రంగా పనిచేస్తున్న ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసినట్లు వెల్లడించారు. షహజాద్ భట్టి నెట్‌వర్క్‌కు చెందిన 200 మందికి పైగా ఆపరేటివ్‌లను అరెస్టు చేశామని పేర్కొన్నారు. తద్వారా విధ్వంసకర దాడుల ప్రణాళికలను భగ్నం చేశామని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో అమిత్ షా పోస్ట్ పెట్టారు."దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు మోదీ సర్కార్ 200 మందికి పైగా షహజాద్ భట్టి నెట్‌వర్క్ ఆపరేటివ్‌లను అరెస్టు చేసింది. ఈ క్రమంలో ఐఎస్ఐ మద్దతుగల ఉగ్ర సంస్థ షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను నాశనం చేసింది. విధ్వంసక దాడులకు షహజాద్ భట్టి నెట్‌వర్క్ వేసిన ప్రణాళికలను భగ్నం చేసింది. ఉగ్రవాదం పట్ల భారత్‌కు ఉన్న జీరో టాలరెన్స్‌కు ఇదొక అద్భుతమైన ఉదాహరణగా నిలుస్తుంది. భారత భద్రతా దళాలు 14 రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలలో సమన్వయంతో కూడిన ఆపరేషన్లను ప్రారంభించి షహజాద్ భట్టి నెట్‌వర్క్‌ను చిన్నాభిన్నం చేశాయి. ఈ సంస్థ నుంచి ఐఈడీలు, పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తులున్న గ్రెనేడ్లు, పిస్టల్స్, తూటాలు, గూఢచర్యానికి ఉపయోగించే సీసీటీవీ కెమెరాలతో సహా భారీ మొత్తంలో సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. షహజాద్ భట్టి నెట్‌వర్క్ అనేక ఉగ్రవాద కార్యకలాపాలలో పాలుపంచుకుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

# పేదల ఆరోగ్యం.. మా బాధ్యత

### 2027 డిసెంబర్ లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్ ఆస్పత్రులు పూర్తి చేస్తాం




**హైదరాబాద్ :**కార్పొరేట్ ఆస్పత్రులకు ధీటుగా ఉస్మానియా, టిమ్స్ వరంగల్ ఆస్పత్రులను తీర్చిదిద్ది పేదలకు వైద్యసేవలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన వచ్చాక విద్య, వైద్యాన్ని ప్రాధాన్యతగా తీసుకున్నామని సీఎం తెలిపారు. విద్యలో అనేక నూతన విధానాలను తీసుకొచ్చామని వివరించారు. పేదల వైద్యాన్ని తమ బాధ్యతగా భావిస్తున్నామని స్పష్టం చేశారు. విద్య, వైద్యంపై చేసే వ్యయాన్ని పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు. ప్రపంచంలోనే ఎక్కువ ఉపాధి అవకాశాలు మన విద్యార్థులకు వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. సనత్?నగర్?లోని మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ఆస్పత్రిని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. 2027 డిసెంబర్?లోపు ఉస్మానియా ఆస్పత్రి నిర్మాణం : ప్రైవేటు వైద్యం ఈ రోజుల్లో అత్యంత ఖరీదు వ్యవహారంగా మారిందని రేవంత్ రెడ్డి అన్నారు. తమ పాలనలో ఆరోగ్యశ్రీ కింద రూ. 2,700 కోట్లు చెల్లించామని చెప్పారు. సీఎంఆర్ఎఫ్? కింద రూ. 2,526 కోట్లు ఖర్చు పెట్టామన్న ఆయన, పేదల వైద్యం కోసం ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాక వైద్యశాఖపై రూ. 21 వేల కోట్లు ఖర్చుపెట్టామన్నారు. ఉస్మానియా ఆస్పత్రి కూలిపోయేలా ఉందని, పదేళ్లు అధికారంలో ఉన్న వారికి ఉస్మానియా ఆస్పత్రి కడదామనే ఆలోచన రాలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం టిమ్స్? ఆస్పత్రులకు టెంకాయ కొట్టిందని, నిర్మాణాన్ని మాత్రం మర్చిపోయిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. టిమ్స్? ఆస్పత్రులు పూర్తయితే పేదల వైద్యానికి 10 వేల పడకలు అందుబాటులోకి వస్తాయన్నారు. 2027 డిసెంబర్? 9లోపు ఉస్మానియా, మిగిలిన టిమ్స్? ఆస్పత్రులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్పొరేట్ ఆస్పత్రులకు తీసిపోని విధంగా ప్రభుత్వ ఆస్పత్రులను నిర్వహిస్తామన్న రేవంత్ రెడ్డి, టిమ్స్?కు వచ్చే రోగులకు ఆహారం, ఇతర వసతులు కల్పిస్తున్నామన్నారు. రోగులతో పాటు వచ్చే బంధువులకు ఆహారం, వసతి సౌకర్యం కల్పిస్తామన్నారు.

### విద్యా ప్రమాణాలు పెంచితేనే

## అభివృద్ధి సాధ్యం



**అమరావతి, ఆగస్టు 17:** మెగా డీఎస్సీ నియామకాల అంశంపై ఏపీ శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. మంచి విద్య, నైపుణ్యాలు అందిస్తే అత్యుత్తమ మానవ వనరులుగా విద్యార్థులు తయారవుతారని విశ్వసించామన్నా రు. ఐటీని ప్రోత్సహించటం ద్వారా టెక్నాలజీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మానవవనరుల్ని తయారుచేశామని అన్నారు. విద్యారంగాన్ని తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ప్రోత్సహించిందని తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా నాడు ఎన్టీఆర్ సంస్కరణలు తెచ్చారని గుర్తుచేశారు. మహిళలకు ఉన్నత విద్యావకాశాలు కల్పించేందుకు మహిళా యూనివర్సిటీని ఏర్పాటు చేసింది ఎన్టీఆరే అని అన్నారు. తాను సీఎం అయిన తొలినాళ్లలోనూ పాఠశాలలు లేకపోవటంపై తక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి కిలోమీటరుకు ఓ ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీ ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి మండలానికి ఓ జూనియర్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, జిల్లాకు మెడికల్ కాలేజీని ఏర్పాటు చేశామని సీఎం అన్నారు. విద్యా ప్రమాణాలు పెంచితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వెల్లడించారు. ఒక్క టీచర్ పోస్ట్ కూడా ఇవ్వకుండా 2019-24 మధ్య సంస్కరణలు తెచ్చినట్లు గత పాలకులు డబ్బాలు కొట్టుకున్నారని మండిపడ్డారు. ఇప్పటి వరకూ 14 డీఎస్సీలు పెడితే, టీడీపీ హయాంలోనే 11 డీఎస్సీల ద్వారా ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టామన్నారు. ఇంత వరకూ అవినీతి జరి గిందని ఒక్కరు కూడా ఫిర్యాదు చేయలేదని అన్నారు.

### కల్యాణ లక్ష్మి విషయంలో

## చర్యలు తీసుకుంటామన్న పొన్నం






**హైదరాబాద్ :**
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, ఆర్థిక భరోసాకు అండగా నిలిచేందుకు ప్రవేశ పెట్టిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని.. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజల ముందు ఉంచేందుకు, కుట్రల ను అడ్డుకునేందుకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా నియోజకవర్గ, మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారని తెలిసిందే. ఈ క్రమంలో కాంగ్రెస్ సర్కార్ దిగొచ్చింది. కల్యాణలక్ష్మి అంశంలో తప్పు అధికారులదా లేక న్యాయ విభాగానిదా అనే అంశంపై విచారణ చేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కల్యాణ లక్ష్మి విషయంలో నాలుగైదు సార్లు అవకాశం ఇచ్చినా కౌంటర్ ఫైల్ చేయకపోవడానికి గల కారణం న్యాయవాదుల తప్పా, అధికారుల తప్పా తర్వాత చర్యలు తీసుకుంటామన్నారు. హైకోర్టును సాకుగా చూపుతూ లక్షలాది నిరుపేద కుటుంబాలకు భరోసా కల్పించకుండా ఈ పథకాలను కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా ఎత్తివేస్తున్నదని బీఆర్ ఎస్ ఆగ్రహం వ్యక్తం చేస్తుందని తెలిసిందే.

### తెలంగాణ 'సర్' ముసాయిదా

## జాబితా విడుదల




**హైదరాబాద్ :**తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర సవరణ ము సాయిదా ఓటరు జాబితా విడుదలైంది. ఎన్యు మరేషన్ తర్వాత రాష్ట్రంలో 78.03 శాతం ఓటర్లు ఉన్నారని సీఈవో సుదర్శన్ రెడ్డి తెలి పారు. ఎవరి ఓట్లయినా లేకపోయినట్లయితే ఫామ్ 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకో వచ్చని చెప్పారు. 92 లక్షల మందికి నోటీసులు ఇస్తా మని సీఈవో సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆన్‌మ్యా ప్డ్ జాబితాలో ఉన్నవారికి కూడా నోటీసులు జారీ చేస్తామని వివరించారు. నోటీసులు అందుకున్నవారు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్ 16వ తేదీ తుదిగడువుగా పేర్కొన్నా రు. 73 లక్షల మంది ఏఎస్‌డీ (అబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) లిస్ట్‌లో ఉన్నారని సుదర్శన్ రెడ్డి తెలిపారు. అంతకు ముందు.. ఓటరు ముసాయిదా జాబితా విడుదల నేపథ్యంలో పలు రాజకీయపార్టీల ప్రతినిధుల తో తెలంగాణ ఎన్నికల ప్రధానా ధికారి సుదర్శన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషన్ కార్యాలయంలో సర్ ప్రక్రియలో తదుపరి కార్యచరణపై సీఈవో సుదర్శన్ రెడ్డి చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఎంఐ ఎంతో పాటు ఇతర రాజకీయ పార్టీలకు సంబం ధించిన నాయకులు హాజంయ్యారు. చేపట్టాల్సిన తదుపరి కార్య చరణపై సుదర్శన్ రెడ్డి వారికి దిశానిర్దేశం చేశారు.

### 22ఏ భూముల అప్‌డేట్‌లో పొరపాటు జరిగింది

## సారీ చెప్పిన పొంగులేటి




(**హైదరాబాద్ :**అర్బన్ ల్యాండ్ సీలింగ్) లోని భూములను నిషేధిత జాబితా నుంచి త్వరలోనే తొలగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వం విక్రయించిన కొన్ని ఆస్తులు కూడా ప్రస్తుతం 22(ఖ) జాబితాలోనే చేరాయని తెలిపారు. న్యాయబద్ధంగా ఉన్న భూములకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. భూములకు సంబంధించి అన్నీ సక్రమంగా ఉంటే ఎవరూ ఆందోళన చెందవద్దని అన్నారు. 22ఏ జాబితాను అప్‌డేట్ చేయడంలో అధికారులు పొరపాటు చేశారన్న మంత్రి అధికారుల తరఫున క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల కమిటీ పరిశీలన తర్వాత 22ఏ నుంచి భూములను తొలగిస్తామన్న పొంగులేటి సీఎస్ 7, 14 భూములను రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. 22ఏ భూములపై మేడ్చల్, హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి ఈ నాలుగు జిల్లాల నుంచి అప్లికేషన్లు వచ్చాయని తెలిపారు. ప్రైవేటు భూమిని 22ఏలో పెట్టారని 750 మంది అప్లికేషన్ పెట్టారన్న ఆయన 22ఏ భూములపై ఈ నాలుగు జిల్లాల అధికారులతో కలిసి చర్చించామన్నారు. ప్రైవేటు వ్యక్తుల ఆస్తికి ఆటంకం కలిగించాలనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. 22ఏలో పెట్టిన భూములు గతంలో యూఎల్‌సీ జాబితాలో ఉన్నాయని చెప్పారు. నిషేధిత జాబితా భూములకు సంబంధించి హైకోర్టులో 6 వేలకుపైగా కేసులు ఉన్నాయన్న ఆయన హైకోర్టుకు పాత కాపీని ఇచ్చారన్నారు. తాజా జాబితా ఇస్తే కేసులు కొట్టేస్తామని హైకోర్టు తెలిపిందని, యూఎల్‌సీ, జీవోల ద్వారా ఇచ్చిన భూములను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయ లేదన్నారు. ప్రైవేటు ఆస్తులను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొ లగిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వ ఆస్తు లకు నష్టం వాటిల్లకుండా ప్రైవేటు భూములు క్లియర్ చేస్తామన్నారు. 22ఏ జాబితాను అప్‌డేట్ చేయడంలో పొరపాటు జరిగిందని ఒప్పుకున్నారు.

### రేవంత్ ఇల్లు కూడా నిషేధిత

## జాబితాలో ఉంది



**హైదరాబాద్ :**జాబితా నుంచి సీఎం ఇంటిని తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపణనిషేధిత ఆస్తుల జాబితాపై విచారణ జరిపి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్‌సామాన్యుల పరిస్థితి ఏమిటన్న హరీశ్ రావుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసం కూడా నిషేధిత ఆస్తుల జాబితాలో ఉందని, దానిని ఆ జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం తెరవెనుక ప్రయత్నాలు చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

### విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

## దేశంలోనే తొలిసారి



**మెదక్, ఆగస్టు 17:** దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని మనోహరా బాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామి క ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమా నులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమ స్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశా ల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తు న్నామన్నారు. స్థానిక పరిశ్రమల కు కూడా ఉద్యో గులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ. 25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరి స్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

# మంత్రి సీతక్క చొరవతో అంగన్‌వాడీ సిబ్బందికి పెరిగిన రిటైర్మెంట్ బెనిఫిట్స్



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లకు ప్రభుత్వం పెంచిన సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌ను అందిస్తోంది. 65 ఏళ్ల వయస్సులో పదవీ విరమణ చేసే వారికి మాత్రమే కాకుండా, 60 ఏళు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అంగన్‌వాడీ సిబ్బంది స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగినా పెంచిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ వర్తించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో అంగన్‌వాడీ సిబ్బంది సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌ను ప్రజా ప్రభుత్వం 2025 మే 30న పెంచింది. 2023లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అంగన్‌వాడీ టీచర్లకు రూ.1 లక్ష, అంగన్‌వాడీ హెల్పర్లు, మినీ అంగన్‌వాడీ వర్కర్లకు రూ.50 వేలుగా ఉన్న బెనిఫిట్స్‌ను పెంచారు.కొత్త ఉత్తర్వుల ప్రకారం 65 ఏళ్ల వయస్సులో విధుల నుంచి వైదొలిగే అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్ అందిస్తున్నారు.అదేవిధంగా 60 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు స్వచ్ఛందంగా విధుల నుంచి వైదొలిగిన సందర్భంలోనూ ఇదే ప్రయోజనాలను వర్తింపజేస్తున్నారు. వాలంటరీ డిస్ఎంగేజ్‌మెంట్ బెనిఫిట్ కింద అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, హెల్పర్లకు రూ.1 లక్ష చొప్పున అందించే అవకాశం కల్పించారు.రూ.15.61 కోట్ల చెల్లింపు2026--27 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 2,572 మంది అంగన్‌వాడీ సిబ్బంది ఖాతాల్లో మొత్తం రూ.15,61,10,000 సర్వీస్ ఎండ్ బెనిఫిట్స్‌గా జమ చేశారు.ఇందులో 473 మంది అంగన్‌వాడీ టీచర్లకు రూ.4.73 కోట్లు, 1,930 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.9.65 కోట్లు చెల్లించారు. పెంచిన బెనిఫిట్స్ ప్రకారం మరో 14 మంది అంగన్‌వాడీ టీచర్లకు రూ.28 లక్షలు, 59 మంది అంగన్‌వాడీ హెల్పర్లకు రూ.59 లక్షలు అందించారు.ఇక గతంలో అమల్లో ఉన్న ఉత్తర్వుల ప్రకారం మరో 96 మంది అంగన్‌వాడీ సిబ్బందికి రూ.36.10 లక్షలు చెల్లించారు. గత ప్రభుత్వ హయాంలో పదవీ విరమణ చేసిన అంగన్‌వాడీ సిబ్బందికి కూడా ప్రస్తుత ప్రభుత్వం రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించింది.అంగన్‌వాడీ సిబ్బందికి పదవీ విరమణ అనంతరం ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, దీర్ఘకాలంగా సేవలందించిన వారికి గౌరవప్రదమైన ప్రయోజనాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయాలు తీసుకుంది.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం క్లారిటీ ఇవ్వాలి

**-మంత్రి పొంగులేటిని కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు**

**-పాత్రికేయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి వినీతి**



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం తన విధానాన్ని స్పష్టంగా ప్రకటించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) డిమాండ్ చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపుతూ అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపులో జాప్యం చేయడం సరికాదని ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు.సోమవారం టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి జర్నలిస్టుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి సమర్పించారు.కేబుల్, ఐపీ న్యూస్ ఛానళ్లకు అక్రెడిటేషన్ ఇవ్వాలిరాష్ట్రంలోని అన్ని కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లకు వెంటనే అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. అదేవిధంగా ఇంటర్నెట్ ప్రోటోకాల్ (ఐపీ) ఆధారిత న్యూస్ ఛానళ్లకు కూడా అక్రెడిటేషన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.కేబుల్ ఛానళ్లకు జిల్లాస్థాయిలో నాలుగు, రాష్ట్రస్థాయిలో 12 అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

**జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు**

అక్రెడిటేషన్ కార్డులు మంజూరవుతున్నప్పటికీ జర్నలిస్టులకు హెల్త్ కార్డుల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫెడరేషన్ నాయకులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ ఉద్యోగులకు అందిస్తున్న తరహాలో అర్హులైన జర్నలిస్టులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు**

సుప్రీంకోర్టు తీర్పుతో సంబంధం లేకుండా ప్రభుత్వం చట్టపరమైన మార్గాలను పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. విధి నిర్వహణలో లేదా ఇతర కారణాలతో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను కూడా ఈ పథకంలో పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులను గుర్తించి వారికి ప్రత్యేకంగా సహాయం, సంక్షేమ చర్యలు అందించాలని కోరారు.ప్రకటనల పెండింగ్ బిల్లులు చెల్లించాలిచిన్న, మధ్యతరహా పత్రికలకు గత రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్రభుత్వ ప్రకటనల బిల్లులను వెంటనే చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. చిన్న, మధ్యతరహా పత్రికలను ప్రభుత్వ ప్రకటనల ఎంపానెల్‌మెంట్‌లో చేర్చి వాటి మనుగడకు సహకరించాలని కోరారు.

**రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్**

సీనియర్, రిటైర్డ్ జర్నలిస్టుల కోసం ప్రత్యేక పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని ఫెడరేషన్ కోరింది. జర్నలిస్టుల పిల్లలు ఎంతవరకు చదువుకున్నా ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఉచిత విద్య అందించేలా ప్రభుత్వం ప్రత్యేక జీవో జారీ చేయాలని విజ్ఞప్తి చేసింది.అలాగే జర్నలిస్టులందరికీ ఉచిత జీవిత బీమా సౌకర్యం కల్పించాలని, జర్నలిస్ట్ మరణించిన సందర్భంలో వారి కుటుంబానికి రూ.10 లక్షల బీమా పరిహారం అందించే విధంగా పథకాన్ని అమలు చేయాలని కోరారు.
జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చినట్లు ఫెడరేషన్ నాయకులు తెలిపారు.మంత్రి పొంగులేటిని కలిసిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవికుమార్, కో-కన్వీనర్లు ఆర్. శ్రీనివాస్ గౌడ్, ఎస్.రవికుమార్ తదితరులు ఉన్నారు.

# సేవాగుణం ఉన్న నాయకుడు సూర్యం అన్న

**- ఆసత్య ఆరోపణలు మానుకోవాలి**

**- ఖబర్దార్ గుంటూరు సతీష్ రెడ్డి**

**యూత్ కాంగ్రెస్ తాడ్వాయి మండలం అధ్యక్షుడు కోడి సతీష్ కుమార్**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** గుంటూరు సతీష్ రెడ్డి మాయువనేత, యువతకు మార్గదర్శి సూర్య అన్నపై అసత్య ఆరోపణలు వెనక్కు తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలి ములుగు నడి గడ్డ గట్టమ్మ తల్లి సన్నిధిలో చర్చకు సిద్ధమా గుంటూరు సతీష్ రెడ్డికి సవాల్ విసిరిన యూత్ కాంగ్రెస్ తాడ్వాయి మండలం అధ్యక్షులు కోడి సతీష్ కుమార్ యువనేత, యువతకు మార్గదర్శి,తల్లిబాటలో అనునిత్యం పేద ప్రజలకు తోడుంటూ సేవాగుణం ఉన్న నాయకుడు సూర్య అన్న యువతలో క్రీడా నైపుణ్యం పెంపొందించేందుకు నిర్వహించిన టోర్నమెంట్ కు, బెట్టింగ్ లతో సంబంధం ఏమిటి?మతిభ్రమించి మాట్లాడుతున్నావా? మా ములుగు జిల్లా అభివృద్ధి ప్రధాత శ్రీమతి సీతక్క సూర్య అన్నని విమర్శించే స్థాయిలో నువ్వు ఉన్నావా ఒక్కసారి నీమొహం అద్దంలో చూసుకో, ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్, ఒక్క కెమెరా ముందు పెట్టుకొని పదే పదే అబద్దాలు మాట్లాడితే ప్రజలు నమ్మరు, ఖబర్ధార్ సతీష్ రెడ్డి మీసారూ లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని రేవంతన్న చేతిలో పెడితే క్రమ క్రమంగా గాడిలో పెడుతున్నాడు ప్రజా నాయకులు మాసీతక్క సూర్యాన్నను విమర్శలు చేస్తే ములుగులో అడుగు పెట్టలేవు ఖబర్దార్. కోడి సతీష్ కుమార్

# మాజీ రేడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డి చిల్లర రాజకీయాలు వద్దు చిల్లర వేషాలు మానుకోవాలి

**●యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ సూర్య అన్నపై అసత్య ఆరోపణలు సరికాదు**

**●మంత్రి సీతక్క, రాష్ట్ర యువజన కార్యదర్శి కుంజా సూర్యపై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదు**

**ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇర్ప సునీల్ దొర**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** ములుగు నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రి సీతక్క ఆమె తనయుడు కుంజా సూర్య అన్నపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఇర్ప సునీల్ తీవ్రంగా ఖండించారు.యువత మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా వారిలో ఉన్న ప్రతిభను వెలికితీస్తూ యువతా అన్ని రంగాల్లో రాణించాలి అని క్రికెట్టోర్నమెంట్ఏర్పాటుచేశారు యువతకు అండగా నిలుస్తున్న కుంజా సూర్య అన్నపై నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటని అన్నారు యువతను క్రీడారంగంలో ప్రోత్సహిస్తూ, క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్లు అందిస్తూ, ప్రతిభ కలిగిన యువతకు ఆర్థిక సహాయం చేస్తూ సూర్య అన్న ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారుబెట్టింగ్ మాఫియాతో సంబంధాలు ఉన్నాయంటూ కుంజా సూర్య అన్నపై, ఇసుక దందా అంటూ మంత్రి సీతక్కపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆధారాలు లేకుండా వ్యక్తిగత ఆరోపణలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిఎ డ్డారుములుగు కలెక్టరేట్ భవన నిర్మాణానికి సంబంధించిన నిధులపై కూడా బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. అభివృద్ధి పనులకు ఎవరు కృషి చేశారో, నిధులు ఎలా మంజూరయ్యాయో ప్రజలకు వాస్తవాలు తెలుసని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ములుగులో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తుంటే, వాటిని చూసి ఓర్వలేక కొందరు బీఆర్ఎస్ నాయకులు సభా ప్రాం గణంలో ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తూ, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.మంత్రి సీతక్క సీఎం రేవంత్ రెడ్డితో సమన్వయంతో ములుగు నియోజకవర్గానికి భారీగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడు తుండటాన్ని బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు అభివృద్ధిపై మాట్లాడాల్సిన బీఆర్ఎస్ నాయకులు వ్యక్తిగత ఆరోపణలు, అసత్య ప్రచారాలు, సోషల్ మీడియా దుష్ప్రచారాలకే పరిమితం కావడం వారి రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెడుతోందని విమర్శించారు .అభివృద్ధిని అడ్డుకోలేక అసత్య ప్రచారాలు చేయడం మానుకోండి. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరు.అని ఇర్ప సునీల్ దొర హెచ్చరించారురాజకీయ లబ్ధి కోసం శవాలపై పేలాలు ఏరుకునే స్థాయికి దిగజారి రాజకీయాలు చేయడం సరికాదని, ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని సూచించారు.ఇకనైనా మంత్రి సీతక్క గ కుంజా సూర్యఅన్నపై వ్యక్తిగతంగా అసత్య ఆరోపణలు చేయడం, తప్పుడు కథనాలు ప్రచారం చేయడం మానుకోవాలని రేడ్కో చైర్మన్ వై. సతీష్ రెడ్డికి, ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులకు జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ దొర ఘాటుగా హెచ్చరించారు.రాజకీయాలు చేయండి కానీ నైతిక విలువలతో చేయండి. ప్రజల కోసం పోరాడండి.. కానీ అసత్య ప్రచారాలతో కాదు. అని వారు స్పష్టశీ చేశారు

# ‘ఆంధ్రజ్యోతి’ ఫోటో జర్నలిస్ట్ మాచర్ల నాగేశ్వరావుకు రాష్ట్ర స్థాయి అవార్డు





**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి:** తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూస్ ఫోటో కాంపిటీషన్--2026లో కూకట్‌పల్లి ‘ఆంధ్రజ్యోతి’ ఫోటో జర్నలిస్ట్ మాచర్ల నాగేశ్వరావు రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు.ఫుట్‌పాత్‌లపై జీవనోపాధి కోసం వ్యాపారాలు చేసుకుంటూ జీవ నం సాగిస్తున్న చిరు వ్యాపారుల జీవితాలను, వారి కష్టాలను ప్రతిబింబించేలా నాగేశ్వరావు తీసిన ఫోటోకు ఈ అవార్డు లభించింది. ముఖ్యంగా, ఎన్ని కష్టాలు ఎదురైనా తమ పిల్లలను రాజుల్లా చూ సుకోవాలనే తల్లి ప్రేమను ఆవిష్కరించేలా ఉన్న ఈ చిత్రం న్యాయనిర్ణేతలను ఆకట్టుకుంది.ప్రజా స మస్యలను, సామాన్యుల జీవన చిత్రాలను వెలుగులోకి తీసుకురావడమే ఫోటో జర్నలిజం ప్రధాన లక్ష్యమని నాగేశ్వరావు అన్నారు. సమాజానికి ఉపయోగపడే కథనాలు, ప్రజల సమస్యలను ప్రతిబి ంబించే చిత్రాలకు మరింత ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. తన ఫోటోకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించడం ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొంటూ, అవార్డు నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం అయినందుకు ఓర్చుకోలేక అసత్యపు ఆరోపణలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు



, ములుగు జిల్లాలో తాడ్వాయి మండలం మేడారంలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం కావడం వలన జీర్ణించుకోలేక అబద్ధపు ప్రచారాలు చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్కపై అసత్య ఆరోపణలు చేస్తున్న వై. సతీష్ రెడ్డి. ఖబడ్దార్రాష్ట్ర మంత్రీ వర్యులు సీతక్క ములుగు జిల్లా ను అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేక చిల్లర మాటలు మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు యువతకు ఆదర్శంగా నిలుస్తన్న యువనేత కుంజ సూర్య అన్నపై అసత్య ప్రచారాలు చేయడం సరైంది కాదు యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని వారు అన్ని రంగాలలో రాణించాలని క్రీడలలో ప్రోత్సాహం ఇస్తూ వారికి అండగా ఉన్నది సూర్య బెట్టింగ్ దందాలు చేయవలసిన దౌర్భాగ్యం సూర్యకి లేదు యువనేత సూర్య ప్రజలతో , యువతతో మమేకమై తిరుగుతుంటే ఓర్చుకోలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సూర్య ఏగ్రామానికి వెళ్ళిన ప్రజలు , యువత ఘన స్వాగతం పలికే సందర్భాన్ని చూసి ఓర్చుకోలేక చిల్లరగా మాట్లాడుతున్న సతీష్ రెడ్డి ఖబడ్దార్ బిఆర్ఎస్ పార్టీ గత 10 ఏండ్లు అధికారంలో ఉన్నప్పుడు తాడ్వాయి మండలాన్ని దత్తత తీసుకున్న మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు తట్టెడు మట్టి కూడా పోయలేదు మీరు మీపార్టీ నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడే అర్హతకూడా మీకు లేదు మేడారం సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల ఆలయం చరిత్రలో నిలిచిపోయే విధంగా అభివృద్ధి మంత్రీ సీతక్క ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చేశారునమస్తే తెలంగాణ పత్రిక బిఆర్ఎస్ పార్టీ కరపత్రం వాస్తవాలు తెలుసుకోకుండా తప్పుడు సమాచారం ప్రజలకు చేరవేయడం లో ముందున్న పత్రిక నమస్తే తెలంగాణ పత్రికబిఆర్ఎస్ పార్టీ నాయకులకు అధికారం లేకపోయే సరికి మతిభ్రమించి మాట్లాడుతున్నారని స్పష్టం చేశారు

# పెద్ద కాపర్తిలో ఆలయ పున: నిర్మాణా భూమి పూజ కార్యక్రమం



**చిట్యాల,ఆగస్టు 17**

చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామంలోని శ్రీ శ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం సుమారు 600 – 700 సంవత్సరాలు గల అత్యంత పురాతనమైన శివాలయం, కాకతీయ రాణి రుద్రమదేవి సేనాధిపతి గోన గన్నారెడ్డి నిర్మించిన ఈ దేవాలయ గర్భాలయంలోని శివలింగం, ప్రాణవట్టం, నంది, వినాయకుడు, ఆంజనేయస్వామి విగ్రహాలు పూర్వం ముష్కరుల దండయాత్రలో ధ్వస్వం చేయబడ్డాయి. ప్రస్తుతం అవి శిథిలా వ్యవస్థలో ఉన్నాయి. సోమవారం నాగుల పంచమి పురస్కరించుకొని వేద పండితులు మంత్రోచాటనతో ధూప దీప నైవేద్యం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వాసుదేవ శర్మ , ఏలేశ్వరం అమరేష్ శర్మ ఆధ్వర్యంలో దేవాలయ పున:నిర్మాణ (భూమి పూజ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవాలయం నూతన పున: నిర్మాణ నమూనా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు నారాయణ మధుసూ దన్ గుప్తా, ఉపాధ్యక్షులు చింతకింది తిరుమ లయ్య, ఏర్పుల మల్లీశ్వరి వెంకటేశం కార్య దర్శి నీలకంఠం నరేష్ కోశాధికారి నారా యణ రమేష్ గుప్తా, రవీందర్ గుప్తాకమిటీ సభ్యులు ఏర్పుల సత్తయ్య, ఏదుల్ల లక్ష్మమ్మ, గుజ్జర్ యాదగిరి, ఏర్పుల లక్ష్మమ్మ, ఆవుల జానయ్య, బండారి వెంకన్న,నల్లవెల్లి బుచ్చమ్మ, పాల్గొన్నారు.

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD
మంగళవారం,
ఆగస్టు 18, 2026


# ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చిన ఫొటో జర్నలిస్టులకు ఘన సన్మానం

**ఆదాబ్ సైబరాబాద్, కూకట్‌పల్లి :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానందనగర్ కాలనీలో తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూస్ ఫొటో కాంపిటీషన్--2026లో రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్న కూకట్‌పల్లి ఫొటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. దక్కన్ క్రానికల్ ఫొటో జర్నలిస్ట్ దుర్గారావు, నమస్తే తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ శ్రవణ్ కుమార్, ఆంధ్రజ్యోతి ఫొటో జర్నలిస్ట్ మాచర్ల నాగేశ్వరరావు అవార్డులు అందుకున్న సందర్భంగా సోమవారం కూకట్‌పల్లి ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శి నాగుల అంజిబాబు వారిని అభినందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎర్ర యాకయ్య మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల కష్టాలు, ప్రజా సమస్యలు, సామాన్యుల జీవన చిత్రాలను ప్రతిబింబించేలా తీసిన ఫొటోలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించడం అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను ఫొటోల ద్వారా వెలుగులోకి తీసుకురావడంతో పాటు, వాటి పరిష్కారానికి దోహదపడేలా జర్నలిస్టులు పనిచేయడం ఎంతో సంతృప్తినిచ్చే విషయమని కొనియాడారు. సమాజంలోని వాస్తవ పరిస్థితులను ప్రజలకు




కళ్లకు కట్టినట్లు చూపించడంలో ఫొటో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఆయన అన్నారు. అవార్డులు పొందిన ఫొటో జర్నలిస్టులు భవిష్యత్‌లోనూ మరింత ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి సీనియర్ జర్నలిస్ట్ రామారావు, సూర్య దినపత్రిక ఫొటో జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలి

**నర్వ ఆగస్టు 17**



నర్వ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్ వెంకటరమణ సోమవారం మాట్లాడుతూ ఇంటి ముందు పరిసరాలలో చెత్తా చెదారం మురుగునీరు లేకుండా చూడాలని అన్నారు ఏవైనా టైర్లు చెత్తాచెదారం ఉండకుండా చూ సుకోవాలి ఇంటి ముందు హోల్లో నీళ్లు నిలువ చేసుకోకూడదు ప్రతిరోజు నీళ్లు మరగబెట్టుకొని తాగ డం చాలా మంచిదని అన్నారు సాయంత్రం వేళల్లో దోమలు ఇంటిలోకి వస్తాయి కనుక కిటి కీలు తలుపులు మూసుకొని ఉండాలని అన్నారు నిద్రపోయే ముందు దోమల తెర తప్పనిసరిగా వాడాలని తెలిపారు సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు


# శ్రీ వీరాంజనేయ స్వామి ధ్వజస్తంభ ప్రతిష్ఠ



**నర్వ ఆగస్టు 17**

మండల పరిధిలోని లక్కర్ దొడ్డి గ్రామంలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠా కార్యక్రమాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మహోత్సవంలో భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శాస్త్రోక్తంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు, పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. జై శ్రీరామ్, జై హనుమాన్ నినాదాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

# డీసీపీ కార్యాలయం కోసం కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలి



Officer Copy

GOVERNMENT OF TELANGANA

Medchal Malkajigiri District Prajavani Acknowledgment

| | | | |
|---|---|---|---|
| Grievance ID: | DMDCL17082600014 | Grievance Date: | 17-AUG-2026 |
| Citizen Name: | A.Satish | Mobile No.: | 9912345194 |
| Gist of Grievance: | request for advance possession for restoration of land earlier allotted for DCP Office | | |

Your Grievance has been forwarded to the Mandal Revenue Office Quthbullapur for resolution. Kindly note the Grievance ID for further reference.

This is a system-generated receipt. No signature required

"You can track the status using the above grievance ID on the Prajavani portal (prajavani.cgg.gov.in)."

... on 03-08-2026.

Due to the removal of fencing and the government board, the land is currently left unprotected and there is a possibility of it being used as a private approach road or for other private purposes, thereby risking loss of valuable government property.

Further, it is alleged that MYSA Construction, under GHMC Building Permission File No. 1/C25/03336/2020, while obtaining building permission, has shown the government land in Survey No. 23 as a proposed Master Plan Approach Road for their project. The concerned authorities must thoroughly verify whether any legal right or permission exists to use government land as an approach road for a private project.

In this context, the removal of fencing and the government board even after their installation for protection of government land is a very serious issue.

Additionally, an extent of about two acres of government land was earlier allotted under Proceedings No. LC3/2550/2007 for the establishment of the Deputy Commissioner of Police (DCP) Office. In 2023, the DCP office was established on this land, but we are informed that it was demolished within two days of its commencement. The reasons, circumstances, and responsible persons behind this incident must be thoroughly investigated by the concerned authorities.

Furthermore, W.P. No. 12134/2024 regarding protection of government land is currently pending before the Hon'ble High Court. In such circumstances, the removal of fencing and government board installed by the Revenue Department may not only cause serious damage to government property protection but may also adversely affect ongoing legal proceedings.


We also understand that after our complaint, on 14-08-2026, the District Collector issued instructions to the Quthbullapur Revenue officials to remove boulders and trenching obstructing road usage. This action may further facilitate the use of government land as a road, thereby increasing the risk of valuable government land being diverted for private purposes in the future.

Therefore, we request that the said orders be immediately reviewed/reconsidered in the interest of protecting government land and public interest, and necessary steps be taken to ensure that no private approach road or other usage is permitted on the government land.



**ఆదాబ్ సైబరాబాద్, కుత్బుల్లాపూర్ :** కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పేట్ బషీరాబాద్ సర్వే నెంబర్ 23లో డీసీపీ కార్యాలయం కోసం గతంలో కేటాయించిన రెండు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని తక్షణమే పరిరక్షించాలని ఆకుల సతీష్ టీమ్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేసి, స్థలానికి అడ్వాన్స్ పొజిషన్ కల్పించడంతో పాటు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరింది. డీసీపీ కార్యాలయం కోసం కేటాయించిన విలువైన ప్రభుత్వ స్థలాన్ని రోడ్డు పేరుతో ఇతర నిర్మాణాలకు, ముఖ్యంగా బీఆర్ఎస్ నాయకులకు సంబంధించిన నిర్మాణాలకు అప్రోచ్ రోడ్డుగా ఉపయోగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొంది. ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన భూమిని ఇతర నిర్మాణాలకు వినియోగించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ వ్యవహారంలో సిఎంసి కమిషనర్ ఒత్తిడి మేరకు చేపడుతున్న చర్యలను, కలెక్టర్ ఆదేశాల అమలును తక్షణమే నిలిపివేయాలని ఆకుల సతీష్ టీమ్ కోరింది. ప్రభుత్వ స్థలాల పరిరక్షణలో రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాలని సూచించింది. డీసీపీ కార్యాలయం వంటి ప్రజా భద్రతకు సంబంధించిన కీలక ప్రభుత్వ కార్యాలయం కోసం కేటాయించిన స్థలాన్ని రక్షించడం అధికారుల బాధ్యత అని పేర్కొంది. వారంలోపు సర్వే నెంబర్ 23లోని రెండు ఎకరాల స్థలానికి ఫెన్సింగ్ ఏర్పాటు చేసి, అడ్వాన్స్ పొజిషన్ కల్పించి ప్రభుత్వ ఆస్తిని రక్షించాలని డిమాండ్ చేసింది. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోకపోతే శనివారం కుత్బుల్లాపూర్ ఎమ్మార్వో కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన కార్యక్రమం చేపడతామని ఆకుల సతీష్ టీమ్ హెచ్చరించింది. ప్రభుత్వ భూమిని కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని స్పష్టం చేసింది.

# ఎరువుల పొందాలంటే రైతులు రిజిస్ట్రేషన్ తప్పనిసరి : వ్యవసాయ అధికారి గిరిబాబు



**చిట్యాల, అరెస్టు 17** ఎరువులు పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చిట్యాల మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు సూచించారు. ఈ నెల 20వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెడుతున్న ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫర్టిలైజర్ సేల్స్ యాప్ అమల్లోకి రానున్న నేపథ్యంలో రైతులు ముందుగానే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఆయన కోరారు. చిట్యాల మండలంలో మొత్తం 19,434 మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు 13,834 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకుని ఐడీ పొందినట్లు తెలిపారు. ఇంకా 5,600 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమల్లో ఉన్న ఫర్టిలైజర్ యూరియా యాప్ స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కొత్త యాప్ ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులకు మాత్రమే ఎరువులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతులకు ఎరువులు పొందడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. అందువల్ల చిట్యాల మండలంలోని రైతులందరూ, ముఖ్యంగా ఇప్పటివరకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోని వారు, వెంటనే సమీపంలోని మీసేవ కేంద్రాలు లేదా రైతు వేదికల్లోని ఏఈఓలను సంప్రదించి రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు విజ్ఞప్తి చేశారు.

# మండల స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమాలు

**ఆదాబ్ సైబరాబాద్, నారాయణపేట :**

రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో నారాయణపేట జిల్లాలో సోమవారం మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. నారాయణపేట ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వివిధ సమస్యలు, అభ్యర్థనలపై వినతిపత్రాలను స్వీకరించారు. ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎంపీడీవో కార్యాలయంలో కొత్త పింఛన్ల కోసం అందిన దరఖాస్తుల



వివరాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల ప్రస్తుత పరిస్థితిపై కంప్యూటర్ ఆపరేటర్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ కార్యకలాపాల్లో పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, సమర్థవంతంగా అందించాలని సంబంధిత అధికారులను కలెక్టర్



ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంఈఓ బాలాజీతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్యూమరేషన్ దశ విజయవంతం.. 2.65 కోట్ల ఫారాల స్వీకరణ

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా నిర్వహిం చిన ఎన్యూమరేషన్ దశ విజయవంతంగా పూర్తయిందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జూన్ 25 నుంచి ఆగస్టు 10 వరకు నిర్వహించిన ఎన్యూమరేషన్ దశలో ఓటర్ల నుంచి 2.65 కోట్ల ఎన్యూమరేషన్ ఫారాలు స్వీకరించినట్లు తెలిపారు. ఇవి రాష్ట్రంలోని మొత్తం ఓటర్లలో 78.30 శాతం అని వెల్లడించారు. ఈ ప్రక్రియలో మరణించిన ఓటర్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారు, అందుబాటులో లేని లేదా గైర్హాజరైన ఓటర్లు, ఇతర కేటగిరీలకు చెందిన వారు, ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల్లో నమోదైన వారి వివరాలను కూడా రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురణతో పాటు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు నిర్వహించనున్న అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ దశకు చేపట్టిన ఏర్పాట్లను ప్రధాన ఎన్నికల అధికారి వివరించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజెంటేషన్ ద్వారా రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. వివిధ పార్టీల ప్రతినిధులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. వారు అందించిన సూచనలను స్వీకరించి పరిశీలిస్తామని తెలిపారు. అనంతరం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల





ప్రతినిధులకు ముసాయిదా ఓటర్ల జాబితాలను హార్డ్‌డిస్క్‌ల ద్వారా అందజేశారు. అర్హులైన ఒక్క ఓటరూ జాబితా నుంచి తప్పిపోకూడదుముసాయిదా ఓటర్ల జాబితాల పరిశీలనతో పాటు అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ ప్రక్రియలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు చురుగ్గా పాల్గొనాలని సుదర్శన్ రెడ్డి కోరారు. అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటర్ల జాబితా నుంచి తప్పిపోకుండా చూడాలని, జాబితాలోని తప్పులు, అనర్హమైన నమోదులను గుర్తించి సరిదిద్దేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాను ఖచ్చితమైనదిగా, సమగ్రంగా, పారదర్శకంగా, లోపరహితంగా రూపొందించేందుకు రాజకీయ పార్టీలు, అధికారులు, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, ప్రభుత్వ అదనపు కార్యదర్శి మరియు ఎంఎన్ఓ ఎన్. శంకర్, డిప్యూటీ ప్రధాన ఎన్నికల అధికారి జి.ఎస్. చారి, ఐటీ నోడల్ అధికారులు, ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయానికి చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శివ కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం ఆర్థిక చేయూత:



**రామన్నపేట ఆగస్టు 17**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముత్యాల శివ మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. విషయం తెలుసుకున్న బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు మానవతా దృక్పథంతో స్పందించి శివ కుటుంబానికి అండగా నిలిచారు. తమ వంతు సహాయంగా రూ.16,300 ఆర్థిక సహాయాన్ని శివ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ.. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. శివ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆపద సమయంలో మానవత్వంతో స్పందించి ఆర్థిక సహాయం అందించిన బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులను స్థానికులు అభినందించారు.

మంగళవారం, ఆగస్టు 18, 2026
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD
TGTEL/26/A4985



# కీసర సర్కిల్‌లో జోరుగా అక్రమ నిర్మాణాలు.!




- పట్టించుకోని అధికారులు.. నిబంధనలు బేఖాతర్?
- వెలుస్తున్న భారీ అక్రమ నిర్మాణాలు
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

**ఆదాబ్ సైబరాబాద్, కీసర:** మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్, మల్కాజిగిరి జోన్ లోని కీసర సర్కిల్-1 పరిధిలో అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కీసర సర్కిల్ పరిధిలోని కుందన్‌పల్లి చౌరస్తా ప్రాంతంలో భారీ షెడ్ నిర్మాణం అనుమతులు లేకుండానే కొనసాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అలాగే గోదుమకుంట చౌరస్తా పరిధిలోనూ నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని వారు చెబుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో అనుమతులకు మించి అదనపు అంతస్తులు నిర్మించడం, నివాస భవనాలకు కమర్షియల్ రూపం ఇవ్వడం, భారీ షెడ్లు ఏర్పాటు చేయడం వంటి కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలోనూ కీసర ప్రాంతంలో అనుమతులు లేకుండా షెడ్లు, ఇతర నిర్మాణాలు కొనసాగుతున్నాయంటూ వార్తలు వెలువడ్డాయి.




కుందన్‌పల్లి చౌరస్తా వద్ద వెలసిన భారీ అక్రమ షెడ్డు

## నిర్మాణ దశలోనే చర్యలు తీసుకోవాలి

అక్రమ నిర్మాణాలు పూర్తయిన తర్వాత నోటీసులు జారీ చేయడం కంటే, నిర్మాణ దశలోనే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. నిర్మాణానికి సంబంధించిన అనుమతులు, బిల్డింగ్ ప్లాన్, భూ వినియోగం తదితర అంశాలను అధికారులు పరిశీలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే వెంటనే పనులను నిలిపివేసి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. అదే సమయంలో అధికారుల పర్యవేక్షణ లోపంపై కూడా ఉన్నతాధికారులు దృష్టి సారించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు పూర్తయిన తర్వాతే అధికారులు మేల్కొంటారా? లేక నిర్మాణ దశలోనే స్పందించి అడ్డుకుంటారా? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

మంగళవారం, ఆగస్టు 18, 2026
TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# ఐఎస్ఐ షాజాద్ భట్టి నెట్‌వర్క్‌పై ఉక్కుపాదం

**- 14 రాష్ట్రాల్లో 253 మంది అదుపులోకి..**

**- 80కి పైగా కేసులు, 200 మందికి పైగా అరెస్టులు**



**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు దేశవ్యాప్తంగా విధ్వంసకర దాడుల కుట్రలను భగ్నం చేస్తూ భద్రతా సంస్థలు పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఎస్ఐ మద్దతున్న షాజాద్ భట్టి నెట్‌వర్క్‌పై భారీ స్థాయిలో చర్యలు చేపట్టాయి. 14 రాష్ట్రాల్లో సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్లలో 253 మందిని అదుపులోకి తీసుకోగా, 200 మందికి పైగా అరెస్టు చేసినట్లు కేంద్ర హోం మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో సీమాంతర ఉగ్రవాదంపై సున్నా ఉపేక్ష విధానంలో భాగంగా ఈ చర్యలు చేపట్టినట్లు కేంద్రం తెలిపింది. షాజాద్ భట్టి నెట్‌వర్క్‌పై దేశవ్యాప్తంగా 80కి పైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వెల్లడించింది. ఆగస్టు 12న రాష్ట్రాల పోలీసు బలగాలతో సమన్వయంతో బహుళ రాష్ట్రాల ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది. స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో నెట్‌వర్క్ ప్రమేయమున్నట్లు అనుమానిస్తున్న దాడులను అడ్డుకునేందుకు భద్రతా సంస్థలు ముందస్తు నిఘా సమాచారాన్ని రాష్ట్ర పోలీసులతో పంచుకున్నట్లు పేర్కొంది. అధికారుల వివరాల ప్రకారం ఉత్తరప్రదేశ్‌లో 62 మంది, హర్యానాలో 52, ఢిల్లీలో 51, పంజాబ్‌లో 44, రాజస్థాన్‌లో 15, మహారాష్ట్రలో 8, ఉత్తరాఖండ్‌లో 5 మందిని అదుపులోకి తీసుకున్నారు. కర్ణాటక, గుజరాత్, బిహార్‌లో ముగ్గురు చొప్పున, తెలంగాణ, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్, కేరళలో ఇద్దరు చొప్పున అదుపులోకి తీసుకున్నట్లు కేంద్రం తెలిపింది. ఢిల్లీ, కర్ణాటకల్లో కేసులు నమోదు చేసినట్లు వెల్లడించింది.

### భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం

షాజాద్ భట్టి నెట్‌వర్క్‌పై చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం, భారతీయ న్యాయ సంహిత, ఆయుధాల చట్టం, మాదకద్రవ్యాల చట్టం, పేలుడు పదార్థాల చట్టం తదితర చట్టాల కింద 80కి పైగా కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. చర్యల్లో భాగంగా ఐఈడీలు, గ్రెనేడ్లు, పిస్టళ్లు, లైవ్ క్యాట్రిడ్జ్‌లు, నిఘా కోసం ఉపయోగించిన సీసీటీవీ కెమెరాలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న సామగ్రి ఆధారంగా నెట్‌వర్క్‌కు సీమాంతర సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి.

### నిఘా, దాడులకు స్థానిక ఏజెంట్ల వినియోగం

కేంద్రం వెల్లడించిన వివరాల ప్రకారం పాకిస్థాన్ కేంద్రంగా పని చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ నెట్‌వర్క్ దేశంలోని వివిధ ప్రాంతాల్లో స్థానిక ఏజెంట్లను ఉపయోగించుకున్నట్లు గుర్తించారు. గ్రెనేడ్లు, ఐఈడీలు, పెట్రోల్ బాంబులతో దాడులు, లక్షిత హత్యలకు కుట్రలు చేయడంతో పాటు పోలీసు, రక్షణ సంస్థలు, మతపరమైన ప్రదేశాలపై నిఘా పెట్టేందుకు స్థానిక ఏజెంట్లను వినియోగించినట్లు అధికారులు తెలిపారు.

### నిఘా కోసం సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కూడా స్థానిక ఏజెంట్లకు డబ్బులు చెల్లించినట్లు వెల్లడించారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు సమన్వయంతో చేపట్టిన చర్యల ద్వారా షాజాద్ భట్టి నెట్‌వర్క్‌ను ఛేదించి, విధ్వంసకర దాడుల కుట్రలను భగ్నం చేసినట్లు తెలిపారు. ఉగ్రవాదంపై దేశం అనుసరిస్తున్న సున్నా ఉపేక్ష విధానానికి ఈ చర్యలు నిదర్శనమని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా షాజాద్ భట్టి నెట్‌వర్క్‌కు సంబంధించిన కార్యకలాపాలను పూర్తిగా అరికట్టేందుకు సమన్వయంతో చర్యలు కొనసాగిస్తామని భద్రతా సంస్థలు వెల్లడించాయి.

# జహీరాబాద్ పారిశ్రామిక స్మార్ట్ సిటీతో 2 లక్షల మందికి ఉపాధి




**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులను 2028 మార్చి నాటికి పూర్తి చేస్తామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. 3,245 ఎకరాల్లో అభివృద్ధి చేస్తున్న ఈ పారిశ్రామిక స్మార్ట్ సిటీకి సుమారు రూ.15 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. సోమవారం న్యూఢిల్లీ నుంచి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ నిర్వహించిన నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ట్రస్ట్ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి శ్రీధర్ బాబు సచివాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పరిశ్రమల శాఖ మంత్రులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీలో పూర్తి స్థాయిలో పారిశ్రామిక కార్యకలాపాలు ప్రారంభమైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు రెండు లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భూమి రూపంలో రాష్ట్ర ప్రభుత్వం 51 శాతం వాటాను కలిగి ఉండగా, అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తోందని వివరించారు. ఇప్పటికే స్పెషల్ పర్పస్ వెహికల్ కు అభివృద్ధి ప్రణాళికను అందజేసినట్లు మంత్రి తెలిపారు. ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ విధానంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా పనులకు సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తయిందని, విద్యుత్ సరఫరా పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని శ్రీధర్ బాబు వెల్లడించారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన మౌలిక వసతులను అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇదిలా ఉండగా, భవ్య పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 100 ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల్లో కనీసం నాలుగు పార్కులను తెలంగాణకు కేటాయించాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌ను శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి కేంద్రం మరి ంత సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో టిజి ఐఐసి ఎండీ శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల కమిషనర్ నిఖిల్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# ‘2026 సైబర్ కుస్తీ’ ప్రారంభించిన ఎన్ఐఈఎల్ఐటీ

**- సైబర్ భద్రతలో సరైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యానికి పరీక్ష**

**- సెప్టెంబర్ 10 వరకు ఉచితంగా నమోదు.. మూడు దశల్లో పోటీ**

**- విజేతకు ‘సైబర్ కేసరి 2026’ పురస్కారం**







**ఆదాబ్ సైబరాబాద్, న్యూఢిల్లీ :**

సైబర్ భద్రత, కృత్రిమ మేధ రంగాల్లో ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో జాతీయ ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజ్ఞాన సంస్థ (ఎన్ఐఈఎల్ఐటీ) ‘2026 సైబర్ కుస్తీ’ హ్యాకథాన్‌ను ప్రారంభించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక విజ్ఞాన మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 15న ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాధారణ సైబర్ పోటీలకు భిన్నంగా ఈ హ్యాకథాన్‌లో కేవలం సైబర్ లోపాలను గుర్తించడం కాకుండా, అందుబాటులో ఉన్న సమాచారాన్ని విశ్లేషించి సరైన నిర్ణయం తీసుకోవడం, వాటికి ప్రాధాన్యత ఇవ్వడం, తీసుకున్న నిర్ణయాలను సమర్థించుకోవడం వంటి నైపుణ్యాలను పరీక్షించనున్నారు. ఎన్ఐఈఎల్ఐటీ డైరెక్టర్ జనరల్, ఎన్ఐఈఎల్ఐటీ డీమ్డ్ విశ్వవిద్యాలయ కులపతి ప్రొఫెసర్ (డాక్టర్) ఎం.ఎం. త్రిపాఠీ ఈ హ్యాకథాన్‌ను ప్రారంభించారు. సైబర్ భద్రత, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఇంటెలిజెన్స్‌పై నిర్వహిస్తున్న మూడో జాతీయ సమావేశం ‘ఎన్‌సీసీడీఎఫ్ఐ--2026’కు ఇది సాంకేతిక విభాగంగా కొనసాగనుంది.

### విద్యార్థులు, పరిశోధకులకు అవకాశం

‘2026 సైబర్ కుస్తీ’లో పాల్గొనేందుకు ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 10 వరకు నమోదు చేసుకోవచ్చు. పాల్గొనడం ఉచితం. ముగ్గురు సభ్యులతో కూడిన బృందాలతో పాటు స్వతంత్ర పరిశోధకులు కూడా పోటీలో పాల్గొనే అవకాశం కల్పించారు. ప్రతి బృందానికి ఉద్దేశపూర్వకంగా కొన్ని లోటుపాట్లతో రూపొందించిన భద్రతా మూల్యాంకన ప్యాకేజీని అందిస్తారు. ఇందులో కృత్రిమ మేధ ఆధారిత సమాచారం, సాంకేతిక విశ్లేషణలు, డిపెండెన్సీ, సీక్రెట్ స్కాన్లు, ఆర్కిటెక్చర్ వివరాలు, సోర్స్ కోడ్, అప్లికేషన్ లాగ్‌లు ఉంటాయి. ఇందులో వాస్తవ సమాచారంతో పాటు తప్పుదోవ పట్టించే, పునరావృతమైన అంశాలను కూడా ఉంచుతారు. పాల్గొనే బృందాలు వాస్తవమైన భద్రతా సమస్యలను గుర్తించడంతో పాటు, తప్పుడు సమాచారాన్ని కూడా సరైన విధంగా గుర్తించి తిరస్కరించాల్సి ఉంటుంది. తీసుకున్న నిర్ణయాలకు కారణాలను వివరించాల్సి ఉంటుంది.

మూడు దశల్లో పోటీ

అఖండ: సెప్టెంబర్ 15న ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. ఇందులో నుంచి 50 బృందాలు తదుపరి దశకు ఎంపికవుతాయి.

దంగల్: సెప్టెంబర్ 24న ఆన్‌లైన్‌లో నిర్వహించే ఈ దశ నుంచి 10 బృందాలను తుది పోటీకి ఎంపిక చేస్తారు. కేసరి: అక్టోబర్ 9న న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో తుది పోటీ నిర్వహిస్తారు. ‘ఎన్‌సీసీడీఎఫ్ఐ--2026’ ప్రధాన వేదికపై ఎంపికైన బృందాలు తమ మూల్యాంకనాలను నిపుణుల సమక్షంలో సమర్పించి, వాటిని సమర్థించుకోవాల్సి ఉంటుంది. తుది దశలో మానవ నిపుణుల విశ్లేషణతో పాటు యంత్రాల ద్వారా రూపొందించిన విశ్లేషణలను కూడా పరిశీలిస్తారు. దీంతో మానవ నిర్ణయాలు, కృత్రిమ మేధ విశ్లేషణలు ఏయే అంశాల్లో ఒకే విధంగా ఉన్నాయో, ఎక్కడ భిన్నంగా ఉన్నాయో అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది.

### విజేతకు ‘సైబర్ కేసరి 2026’

తుది పోటీలో ప్రతిభ కనబరిచిన బృందాలను ప్రభుత్వం, పారిశ్రామిక, విద్యా రంగాలకు చెందిన సీనియర్ సైబర్ భద్రత నిపుణులతో కూడిన న్యాయ నిర్ణేతల బృందం ఎంపిక చేస్తుంది. విజేత బృందానికి ‘సైబర్ కేసరి 2026’ పురస్కారంతో పాటు సంప్రదాయ గదను అందజేస్తారు. రన్నర్స్‌అప్ బృందాలకు ‘రుస్తుమ్’, ‘పహిల్వాన్’ బిరుదులతో సత్కారం ఉంటుంది. మొదటి దశలో పాల్గొన్న వారికి ధ్రువపత్రంతో పాటు వ్యక్తిగత స్కోర్‌కార్డు అందిస్తారు. తప్పు సమాచారాన్ని గుర్తించి, దానిని తార్కికంగా తిరస్కరించిన వారికి కూడా ప్రత్యేక గుర్తింపు ఇవ్వనున్నారు.

### విద్యార్థులకు సమాన అవకాశం

సైబర్ భద్రత రంగంలో యంత్రాలు వేగంగా సమాచారాన్ని విశ్లేషిస్తున్నప్పటికీ, ఏ సమాచారం నిజమైనది, ఏది ముఖ్యమైనది, దేనికి ముందుగా పరిష్కారం అవసరమో నిర్ణయించే మానవ సామర్థ్యం ఎంతో కీలకమని ప్రొఫెసర్ ఎం.ఎం. త్రిపాఠీ తెలిపారు. దేశంలోని ఏ ప్రాంతానికి చెందిన కళాశాల విద్యార్థి అయినా పెద్ద సంస్థల బృందాలతో సమానంగా పోటీ పడేలా పోటీ విధానాన్ని రూపొందించామని చెప్పారు. పాల్గొనేవారు తమకు నచ్చిన కృత్రిమ మేధ ఆధారిత సాధనాలను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ‘2026 సైబర్ కుస్తీ’లోని అన్ని కార్యకలాపాలను నియంత్రిత, సురక్షిత వాతావరణంలో నిర్వహించనున్నారు. ప్రత్యక్ష వ్యవస్థలు లేదా ప్రజా మౌలిక సదుపాయాలను ఉపయోగించే అవకాశం ఉండదని నిర్వాహకులు తెలిపారు.

### అక్టోబర్ 9, 10 తేదీల్లో ఎన్‌సీసీడీఎఫ్ఐ--2026

సైబర్ భద్రత, డిజిటల్ ఫోరెన్సిక్స్, ఇంటెలిజెన్స్‌పై మూడో జాతీయ సమావేశం ‘ఎన్‌సీసీడీఎఫ్ఐ--2026’ను అక్టోబర్ 9, 10 తేదీల్లో న్యూఢిల్లీలోని డాక్టర్ అంబేద్కర్ అంతర్జాతీయ కేంద్రంలో నిర్వహించనున్నారు. ఇందులో ప్రభుత్వ సంస్థలు, చట్ట అమలు సంస్థలు, న్యాయవ్యవస్థ, పరిశ్రమలు, విద్యా సంస్థలు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొననున్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం.. మహాలక్ష్మి హామీ అమలుకు కట్టుబడి ఉన్నాం



**ఆదాబ్ సైబరాబాద్, మెదక్ :** మహిళా సాధికారత, యువతకు నైపుణ్య శిక్షణ, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని శక్తి, కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, గనుల శాఖ మంత్రి డాక్టర్ జీ. వివేక్ వెంకటస్వామి తెలిపారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని శాంతా బయోటెక్నాలజీస్‌లో మెదక్ జిల్లా కలెక్టర్, స్థానిక పాలనా యంత్రాంగం, ఐటీడీసీ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. దేశంలోనే తొలిసారిగా ఈ తరహా ప్రత్యేక జాబ్ పోర్టల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక ప్రాంతంలో సుమారు వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని, వాటి అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను ముందుగానే గుర్తించి, యువతకు అదే దిశలో శిక్షణ అందిస్తే ఉద్యోగ అవకాశాలతో పాటు పరిశ్రమల ఉత్పాదకత కూడా పెరుగుతుందని చెప్పారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐ, పాలిటెక్నిక్ కోర్సుల పాఠ్యప్రణాళికల్లో మార్పులు తీసుకువస్తున్నామని మంత్రి తెలిపారు. పరిశ్రమల యాజమాన్యాలతో నేరుగా చర్చించి వారి అవసరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా కోర్సులను రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగాల పేరుతో ఏజెన్సీలకు డబ్బులు చెల్లించే పరిస్థితి లేకుండా టామ్‌కామ్ ద్వారా పారదర్శకంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జర్మన్, జపనీస్ భాషల్లో శిక్షణ అందిస్తూ విదేశాల్లోనూ మెరుగైన ఉపాధి అవకాశాలు పొందేలా యువతను సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగ మార్కెట్ వేగంగా మారుతున్న నేపథ్యంలో యువత కూడా తమ ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలని సూచించారు. సాంప్రదా య కోర్సులు చదివి ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా భవిష్యత్తులో డిమాండ్ ఉన్న నైపుణ్యాలను గుర్తించి నేర్చుకోవాలని అన్నారు. ఉద్యోగ అవకాశాలు ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లేందుకు యువత సిద్ధంగా ఉండాలని సూచించారు.

### తెలంగాణకు నాలుగు నైపుణ్య శిక్షణ క్లస్టర్లు

నైపుణ్యాభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే ముందంజలో ఉందని మంత్రి తెలిపారు. పీఎం-సేతు కార్యక్రమం కింద రాష్ట్రానికి నాలుగు క్లస్టర్లు మంజూరయ్యాయని చెప్పారు. పరిశ్రమల భాగస్వామ్యంతో నైపుణ్య శిక్షణ సంస్థలను ఆధునీకరించి, పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను తయారు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు.

### గనుల ఆదాయం రూ.1,400 కోట్లకు లక్ష్యం

ప్రభుత్వ ఆదాయం పెరిగితేనే ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసే అవకాశం ఉంటుందని వివేక్ వెంకటస్వామి అన్నారు. గనుల శాఖ ఆదాయాన్ని రూ.700 కోట్ల నుంచి రూ.1,000 కోట్లకు పెంచామని, భవిష్యత్తులో రూ.1,400 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని వెల్లడించారు.

### మహిళా సాధికారతకు పెద్దపీట

మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు సుమారు రూ.23 వేల కోట్ల మేర బ్యాంకు లింకేజీలు, వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, విద్యుత్ వాహనాలు, బస్సుల ద్వారా స్థిరమైన ఆదాయ మార్గాలను కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తున్నామని, మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ఆర్థిక సాయం అందించే హామీని కూడా అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### మెదక్ ఖిల్లాకు ప్రత్యేక తపాలా కవర్

మెదక్ ఖిల్లా చారిత్రక, పర్యాటక ప్రాధాన్యతను గుర్తిస్తూ తపాలా శాఖ ప్రత్యేక తపాలా కవర్‌ను విడుదల చేయడం అభినందనీయమని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక తపాలా కవర్‌ను ఆయన ఆవిష్కరించారు. మెదక్ జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఖిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఖిల్లా వారసత్వ సంపద కావడంతో కేంద్ర ప్రభుత్వ సహకారం, అనుమతులు అవసరమని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మెదక్‌ను సమగ్ర పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని సూచించారు.

### కస్తూర్బా విద్యాలయంలో నూతన భవనం ప్రారంభం

మనోహరాబాద్ మండలం కుచారంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో రూ.3.25 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన అదనపు మౌలిక వసతులను మంత్రి ప్రారంభించారు. విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి వారితో ముచ్చటించారు. విద్యార్థినులు చిన్న యసులోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు. కలెక్టర్, వైద్యురాలు, ఐపీఎస్ అధికారి వంటి ఉన్నత స్థాయికి ఎదగాలనే లక్ష్యంతో విద్యను అభ్యసించాలని చెప్పారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపి అదనపు తరగతులు, ప్రోత్సాహం అందించాలని సూచించారు. విద్య, వైద్యం, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి రంగాల్లో ప్రజలకు మెరుగైన ఫలితాలు అందేలా ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తూనే ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు

# ఖతార్ నుంచి భారత్‌కు యూపీఐ ద్వారా పోస్టల్ నగదు బదిలీ సేవలు

**- ఖతార్ పోస్ట్ కేంద్రాల నుంచి నేరుగా భారత బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ**

**- ఒక్కో లావాదేవీకి గరిష్ఠంగా 4,000 ఖతార్ రియాల్స్.. సేవా రుసుము 15 రియాల్స్**






**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :**

ఖతార్‌లో నివసిస్తున్న భారతీయులకు కేంద్ర ప్రభుత్వం కీలక సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఖతార్ పోస్ట్ కేంద్రాల నుంచి యూపీఐ ఆధారిత పోస్టు ట్రాన్స్‌ఫర్ వ్యవస్థ ద్వారా భారత్‌లోని యూపీఐ సదుపాయం ఉన్న బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు పంపే సేవలు ప్రారంభమయ్యా యి. ఖతార్ పోస్ట్, ఇండియా పోస్ట్, యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఇంటర్‌కనెక్షన్ ప్లాట్‌ఫామ్, ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ సంయుక్త భాగస్వామ్యంతో ఈ సేవను అభివృద్ధి చేశారు. భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న ఖతార్‌లో ఈ సేవను ప్రారంభించారు.

### యూపీఐ ఖాతాకు నేరుగా నగదు

ఈ సేవ ద్వారా ఖతార్‌లోని వినియోగదారులు సమీపంలోని ఖతార్ పోస్ట్ కేంద్రానికి వెళ్లి భారత్‌లో నగదు స్వీకరించే వ్యక్తి యూపీఐ ఐడీతో పాటు అవసరమైన గుర్తింపు వివరాలను సమర్పించి నగదు బదిలీ చేయవచ్చు. భారత్‌లో నగదు స్వీకరించే వ్యక్తి తన యూపీఐ యాప్‌లో విదేశాల నుంచి యూపీఐ ద్వారా నగదు స్వీకరించే సదుపాయాన్ని ముందుగా యాక్టివేట్ చేసుకోవాలి. సదుపాయం యాక్టివేట్ అయిన తర్వాత బదిలీ చేసిన మొత్తం నేరుగా గ్రహీతకు చెందిన యూపీఐ సదుపాయం ఉన్న బ్యాంకు ఖాతాలో జమ అవుతుంది.

ఒక్కో లావాదేవీకి కనీసం 10 ఖతార్ రియాల్స్ నుంచి గరిష్ఠంగా 4,000 ఖతార్ రియాల్స్ వరకు నగదు బదిలీ చేయవచ్చు. అయితే భారత కరెన్సీలో ఒక్కో లావాదేవీకి గరిష్ఠ పరిమితి రూ.1 లక్షకు సమానమైన మొత్తంగా ఉంటుంది. ప్రతి లావాదేవీపై 15 ఖతార్ రియాల్స్ స్థిర సేవా రుసుము వర్తిస్తుంది.

### భారతీయ ప్రవాసులకు ప్రయోజనం

ఖతార్‌లో పెద్ద సంఖ్యలో నివసిస్తున్న భారతీయులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అధికారులు తెలిపారు. భారత్‌లోని కుటుంబ సభ్యులకు డబ్బు పంపేందుకు సులభమైన, సురక్షితమైన, విశ్వసనీయమైన మార్గం అందుబాటులోకి వచ్చిందని పేర్కొన్నారు. విస్తృతమైన పోస్టల్ నెట్‌వర్క్‌ను భారత డిజిటల్ చెల్లింపు మౌలిక వసతులతో అనుసంధానం చేయడం ద్వారా అంతర్జాతీయ నగదు బదిలీలను మరింత సులభతరం చేయడమే ఈ సేవ ఉద్దేశమని తెలిపారు. భారత్, ఖతార్ మధ్య డిజిటల్ ఆర్థిక అనుసంధానాన్ని, ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగుగా పేర్కొన్నారు.

### మరిన్ని దేశాలకు విస్తరణ

యూపీయూ ఇంటర్‌కనెక్షన్ ప్లాట్‌ఫామ్‌ను భారత యూపీఐ వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా పోస్టు ట్రాన్స్‌ఫర్ సేవను అందుబాటులోకి తీసుకొచ్చారు. భాగస్వామ్య దేశాల పోస్టల్ సంస్థల ద్వారా భారత్‌లోని యూపీఐ సదుపాయం ఉన్న బ్యాంకు ఖాతాలకు సులభంగా, సురక్షితంగా నగదు పంపే అవకాశం కలుగుతుంది. భారత తపాలా శాఖ ఇతర దేశాల పోస్టల్ సంస్థలతో కలిసి ఈ సేవను మరిన్ని దేశాలకు విస్తరించేందుకు చర్యలు చేపడుతోంది. దీంతో విదేశాల్లోని భారతీయ ప్రవాసులకు అంతర్జాతీయ నగదు బదిలీలు మరింత సులభతరం కానున్నాయి.